పట్టు, తోలు వస్తువులు కొనను

నా కూతురు కోరికతో శాకాహారిగా మారాను: సీజేఐ

న్యూఢిల్లీ, ఆగస్టు 6: తన కూతురు కోరిక మేరకు తాను శాకాహారిగా మారినట్టు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు. ఢిల్లీలో హైకోర్టులో డిజిటల్ న్యాయ నివేదికల ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'నాకు ప్రియాంక, మహి అని ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వారు దివ్యాంగులు. వారే నన్ను శాకాహారిగా మార్చారు. నేను, నా భార్య పట్టు, తోలు వస్తువులు కూడా కొనుగోలు చేయం' అని తెలిపారు. కాగా, 2015లో అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేస్తున్నప్పుడు ఉత్తరాఖండ్‌కు చెందిన ఇద్దరు దివ్యాంగ బాలికలను జస్టిస్ డీవై చంద్రచూడ్ దంపతులు దత్తత తీసుకున్నారు.

ఐఐటీ మద్రాస్‌కు రూ.228 కోట్ల విరాళం

పూర్వ విద్యార్థి కృష్ణ చివుకుల ఉదారత

చెన్నై, ఆగస్టు 6: ఐఐటీ మద్రాస్‌కు ఓ పూర్వ విద్యార్థి భూరి విరాళం అందజేశారు. 1970 ఎంటెక్ ఎయిరో స్పేస్ ఇంజినీరింగ్ బ్యాచ్‌కు చెందిన డాక్టర్ కృష్ణ చివుకుల రూ.228 కోట్ల విరాళం ప్రకటించారు. దేశ చరిత్రలో ఒక విద్యా సంస్థకు ఇంత పెద్ద మొత్తంలో విరాళం లభించడం ఇదే మొదటిసారి. కృష్ణ అందించిన విరాళానికి గుర్తింపుగా ఐఐటీలోని ఒక అకడమిక్ బ్లాక్‌కు ఆయన పేరు పెట్టారు. మంగళవారం జరిగిన ఈ నామకరణోత్సవానికి కృష్ణ చివుకుల, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ కామకోటి, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండర్ నోటీస్ నం.ELS-BZA-eTN-10-2024-25 తేది: 05.08.2024 PUB0770

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు భారత రాష్ట్రపతి తరపున 27.08.2024న 15.00 గం.వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. టెండర్ నం. B/E.221/TRS/RC/511, ఇ-టెండర్ నెం. ELS-BZA-eTN-10-2024-25 తేది: 05.08.2024, **పని పేరు:** సమగ్ర వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్ (CAMC). M/s మేధ తయారీ మైక్రోప్రాసెసర్ బేస్డ్ కంట్రోల్ అండ్ ఫాల్ట్ డయాగ్నోస్టిక్ సిస్టమ్ (MPCS ver.3) ELS/BZA వద్ద OEM ద్వారా- పరిమాణం 09 నెం.లు.. **పూర్తిచేయుకాలం:** 32 నెలలు, **టెండర్ విలువ:** రూ.26,57,167.54/- (జిఎస్‌టితో), **బయానా:** రూ.లేదు, **టెండర్ డాక్యుమెంట్ ధర:** లేదు, **టెండర్ ముగింపు తేది సమయం:** 27.08.2024న 15.00 గం.

1) కాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/ సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్: **www.ireps.gov.in** దర్శించవల్సిందిగా సూచించబడుతున్నారు.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (TRS), ELS, విజయవాడ

టెండర్ నోటీస్ నెం. G/E. 252/TRSO/05/2024-2025, తేది: 05.08.2024 PUB0771

దిగువ తెలిపిన పనుల కొరకు సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ TRSO/ గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున ఇటెండర్లు కోరుతున్నారు.

01. టెండర్ నెం. మరియు **పని పేరు:** టెండర్ నెం.: G/E.252/TRSO/02/2024-2025. రెండు సంవత్సరాల (24 నెలల) కాలానికి రేణిగుంట స్టేషన్ వద్ద IS 1987-2002 (లేదా ఇటీవల) గ్రేడ్ 850/425 ప్రకారం హెవీ డ్యూటీ పాలిథీన్ బ్యాగులలో సిలికా శాండ్ (జల్లించినది మరియు ఆరబెట్టినది) యొక్క 15 కి.గ్రా ప్యాక్డ్ బ్యాగులలో సరఫరా చేయుట. **కాల వ్యవధి:** (రెండు సంవత్సరాలు), **పని అంచనా విలువ:** రూ.19,24,560/-.

02. టెండర్ నెం. మరియు పని పేరు: టెండర్ నెం.: G/E.252/TRSO/04/2024-2025. రెండు సంవత్సరాల (24 నెలల) కాలానికి గుత్తి స్టేషన్ వద్ద IS 1987-2002 (లేదా ఇటీవల) గ్రేడ్ 850/425 ప్రకారం హెవీ డ్యూటీ పాలిథీన్ బ్యాగులలో సిలికా శాండ్ (జల్లించినది మరియు ఆరబెట్టినది) యొక్క 15 కి.గ్రా ప్యాక్డ్ బ్యాగులలో సరఫరా చేయుట. **కాల వ్యవధి:** (రెండు సంవత్సరాలు), **పని అంచనా విలువ:** రూ.22,45,320/-.

ముగింపు తేది మరియు సమయం: 30.08.2024 న 11.00 గం.కు

టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.inకు లాగిన్ అవ్వండి. టెండర్‌కు ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (TRSO), గుంతకల్

టెండర్ నెం.17-REV-24-25-Sr.DEE-M-HYB & 18-TRAF-24-25-Sr.DEE-M-HYB PUB0772

దిగువ టెండర్లు ముగింపు **తేది: 30-08-2024న 15.00** గంటలకు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న **సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/మెయింటెనెన్స్/ హైదరాబాద్** వారు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/ రివైజ్డ్ బిడ్లను ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలుగుతారు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించినప్పటికీ తిరస్కరించబడుతుంది.

1. పని వివరణ: టెండర్ నెం. 17-REV-24-25-Sr.DEE-M-HYB: హైదరాబాద్ డివిజన్: 1 సంవత్సరానికి డివిజన్‌లో సబ్‌మెర్సిబుల్ పంప్స్ లిఫ్టింగ్ మరియు లోయరింగ్. **సుమారు వ్యయం:** రూ. 84,21,043/-, **బయానా:** రూ. 1,68,400/- **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **ముగింపు తేది:** 30.08.2024

2. పని వివరణ: టెండర్ నెం. 18-TRAF-24-25-Sr.DEE-M-HYB: సికింద్రాబాద్ వద్ద 3 స్టెబ్లింగ్ లైన్స్ ఏర్పాటుచేయుట- ప్రస్తుతమున్న 11KV HT OH లైన్ మరియు UG కేబుల్స్ క్రాసింగ్ తొలగించుట/ రీలొకేషన్-హైదరాబాద్ డివిజన్ ప్రొవిజన్. **సుమారు వ్యయం:** రూ. 89,40,720/-, **బయానా:** రూ. 1,78,800/- **పూర్తిచేయు కాలం:** 9 నెలలు, **ముగింపు తేది:** 30.08.2024

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డ్ ప్రదేశం: Sr.DEE/M/HYB, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071 వారి కార్యాలయం.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, హైదరాబాద్

A0989

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

ఇక్కడ కూర్చోండి.. అప్పుడు తెలుస్తుంది!

- మేం ఎంత ఒత్తిడితో పనిచేస్తున్నామో
- దయచేసి మమ్మల్ని శాసించొద్దు
- న్యాయవాదులపై సీజేఐ ఆగ్రహం
- పిటిషన్లపై ముందస్తు విచారణ చేపట్టాలనడంపై తీవ్ర అసహనం

శుక్రవారం సీజేఐ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ): సుప్రీంకోర్టులో పలువురు న్యాయవాదుల వైఖరిపై భారత ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. కేసులకు సంబంధించి న్యాయమూర్తులపై పడుతున్న ఒత్తిడిని ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఒకింత భావోద్వేగానికి గురైన సీజేఐ.. ఒక్కరోజు తమ స్థానంలో కూర్చుంటే ఆ ఒత్తిడేంటో తెలుస్తుందంటూ న్యాయవాదులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పిటిషన్‌పై ముందుగా విచారణ చేపట్టాలన్న ఓ అభ్యర్థనపై ఈ మేరకు మంగళవారం సీజేఐ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

సీజేఐ ఏమన్నారంటే?

'తమ కేసు ముందుగా విచారణ చేపట్టాలని ప్రతీ ఒక్కరూ కోరుతున్నారు. అయితే, న్యాయమూర్తుల మీద ఉన్న పని ఒత్తిడిని ఎవరైనా పట్టించుకొంటున్నారా? మీరు (న్యాయవాదులు) ఒక రోజు జడ్జీల స్థానంలో కూర్చుంటే.. మేం ఎంత ఒత్తిడిలో పనిచేస్తున్నామో అప్పుడు అర్థమవుతుంది. మీరు వచ్చి ఇక్కడ ఎందుకు కూర్చోకూడదు? దయచేసి వచ్చి కూర్చోండి. మీ పిటిషన్లను ఎప్పుడు విచారించాలి అనేది కూడా మీరే నిర్ణయించండి. మీరు ఒక్కసారి మా స్థానంలో కూర్చొని చూడండి.. జీవితంలో మళ్లీ ఎప్పుడూ ఇక్కడ కూర్చోవాలనుకోరు. ఇది నేను కచ్చితంగా చెప్తున్నాను. అయినా.. మీ ప్రవర్తన మీకైనా అతిగా అనిపించట్లేదా? మేము ప్రతిఒక్క పిటిషన్‌పై విచారణ జరుపుతాం. దానికి ఒక తేదీని కూడా నిర్ణయిస్తాం. కోర్టులు, న్యాయమూర్తులపై ఉన్న పని ఒత్తిడిని ఇప్పటికైనా అర్థం చేసుకోండి. అంతేగానీ, మమ్మల్ని దయచేసి శాసించొద్దు' అని సీజేఐ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

సీజేఐ ఆగ్రహానికి కారణమేంటంటే?

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలపై అనర్హత వేసేందుకు స్పీకర్ రాహుల్ నార్వేకర్ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ శివసేన (యూబీటీ) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దాని విచారణ మంగళవారం బెంచీ ముందుకు వచ్చింది. అయితే, మిగతా పిటిషన్ల విచారణ ఆలస్యం అవుతుండటంతో.. దీనిపై జోక్యం చేసుకొన్న శివసేన (యూబీటీ) తరుపు న్యాయవాదులు.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో దీనిపై ముందస్తు విచారణ చేపట్టాలని ధర్మాసనానికి అభ్యర్థించారు. అయితే, దీనికి సంబంధించిన పత్రాలు అందించేందుకు సమయం కావాలని ప్రతివాదులు ధర్మాసనాన్ని కోరారు. దీంతో పిటిషన్‌ను కోర్టు గురువారానికి వాయిదా వేసింది. అయితే, ఈ వాయిదాపై పిటిషనర్ తరపు న్యాయవాద బృందం అభ్యంతరం వ్యక్తంచేసింది. అంతకంటే ముందుగానే పిటిషన్‌ను విచారించాలని కోర్టును కోరింది. దీంతో సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ అసహనంతో పై వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రపతి ముర్ముకు ఫిజి అత్యున్నత పౌర పురస్కారం

సువా (ఫిజి), ఆగస్టు 6: పసిఫిక్ దేశాల్లో పర్యటిస్తున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మంగళవారం ఫిజి దేశపు అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'కంపానియన్ ఆఫ్ ద ఆర్డర్ ఆఫ్ ఫిజి' పురస్కారాన్ని ఆ దేశ ప్రభుత్వం రాష్ట్రపతికి ప్రదానం చేసింది. ఇక్కడ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఫిజి అధ్యక్షుడు రటు విలియమే మైవాలిలి కటోనివెరె చేతుల మీదుగా రాష్ట్రపతి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రెండు రోజుల ఫిజి పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముర్ము, మంగళవారం ఫిజి పార్లమెంట్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల సంబంధాలను ప్రస్తుతించారు.

డెమొక్రటిక్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా టిమ్ వాల్జ్

ఎంపిక చేసుకున్న కమలా హారిస్

వాషింగ్టన్: డెమొక్రటిక్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా మిన్నెసోటా గవర్నర్ టిమ్ వాల్జ్‌ను(60) ఆ పార్టీ అధ్యక్ష అభ్యర్థిని కమలా హారిస్ మంగళవారం ఎంపిక చేసుకున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో కీలకమైన మధ్య పశ్చిమ ఎగువ ప్రాంతంలో ఉధృతంగా ప్రచారం చేయాలని హారిస్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతానికి చెందిన సైనిక వ్యవహారాల అనుభవజ్ఞుడు, తన సొంత రాష్ట్రంలో డెమొక్రటిక్ పార్టీ అజెండాను అమలు చేయడంలో కీలకంగా వ్యవహరించిన వాల్జ్‌ను తన 'రన్నింగ్ మేట్'గా హారిస్ వ్యూహాత్మకంగా ఎంచుకున్నారు.

ముగిసిన ఎన్‌సీడబ్ల్యూ చీఫ్ రేఖాశర్మ పదవీకాలం

న్యూఢిల్లీ: జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) చైర్‌పర్సన్‌గా రేఖా శర్మ పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. దీంతో ఆమె తన పదవి నుంచి తప్పుకున్నారు. 2018 ఆగస్టు 7న ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె, ఆ పదవిలో 7 ఏండ్లు కొనసాగారు. మూడు టర్మ్‌లు చైర్‌పర్సన్‌గా పనిచేయటం తనకెంతో గర్వకారణమని, సుదీర్ఘకాలం కమిషన్‌లో పనిచేసిన తాను ఇక్కడి బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్టు రేఖా శర్మ చెప్పారు. ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్‌గా రేఖా శర్మ హయాంలో, మణిపూర్‌లో మహిళలపై లైంగికదాడులు, హత్యలపై ఎన్‌సీడబ్ల్యూ పెద్దగా స్పందించలేదన్న విమర్శలు వెల్లువెత్తాయి.

బ్రిటన్ ఫ్యామిలీ వీసా నిబంధన సడలింపు

- వార్షిక ఆదాయం 41 లక్షలు అక్కర్లేదు
- స్టార్మర్ ప్రభుత్వం నిర్ణయం.. భారతీయులకు లబ్ధి

లండన్: బ్రిటన్‌లో కొత్తగా ఏర్పడ్డ అధికార లేబర్ పార్టీ అక్కడి భారతీయులకు ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. తమ బంధువులను కుటుంబ వీసాపై బ్రిటన్‌కు తీసుకొచ్చేందుకు ఉన్న నిబంధనలపై కొత్త ప్రభుత్వం వెనక్కి తగ్గింది. వార్షిక ఆదాయ పరిమితిని పెంచుతూ రిషి సునాక్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పక్కన పెట్టింది. దీంతో బ్రిటన్‌లో శాశ్వత నివాస హోదా కలిగిన ప్రవాస భారతీయులకు భారీ ఊరట లభించింది. వీరి కుటుంబ ఆదాయ పరిమితిని 29 వేల పౌండ్ల నుంచి 38 వేల పౌండ్ల(రూ.41.5లక్షలు)కు రిషి సునాక్ ప్రభుత్వం పెంచగా, ఈ నిబంధనను అధికార లేబర్ పార్టీ పక్కనపెట్టింది. ఈ నిర్ణయాన్ని తాత్కాలికంగా పక్కన పెడుతున్నామని బ్రిటన్ హోం మంత్రి యెవెట్ కూపర్ పేర్కొన్నారు. ఈ విధానాన్ని వలసవాద సలహా కమిటీతో సమీక్షించనున్నారు.

విద్యుత్తును ఉత్పత్తి చేసే బూట్లు

- రియల్-టైమ్ లొకేషన్‌ను కూడా చెప్తాయట
- సైనికుల కోసం డిజైన్ చేసిన ఇండోర్ ఐఐటీ

ఇండోర్, ఆగస్టు 6: సాయుధ బలగాల సిబ్బంది భద్రతను, సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఇండోర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ప్రత్యేకమైన బూట్లను తయారు చేసింది. విద్యుత్తును ఉత్పత్తి చేయగలిగే టెక్నాలజీతో కూడిన ఈ బూట్లను ధరించడం ద్వారా సైనికులు తామున్న రియల్ టైమ్ లొకేషన్‌ను తెలుసుకునేందుకు కూడా వీలవుతుందని అధికారులు మంగళవారం వెల్లడించారు. తొలి బ్యాచ్‌లో తయారు చేసిన 10 జతల బూట్లను ఇప్పటికే రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో)కు పంపినట్టు ఇండోర్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సుహాస్ జోషి తెలిపారు. ప్రొఫెసర్ ఐఏ పళని మార్గదర్శకత్వంలో ప్రయోగాత్మకంగా ఈ బూట్లను తయారు చేసినట్టు చెప్పారు. ట్రైబో-ఎలక్ట్రిక్ నానోజెనరేటర్ (టీఈఎన్‌జీ) టెక్నాలజీతో కూడిన ఈ బూట్లు ప్రతి అడుగుకూ విద్యుత్తును ఉత్పత్తి చేయగలవని, ఆ బూట్ల అడుగు భాగం (సోల్)లోని డివైజ్‌లో నిల్వ చేసుకోగలిగే ఆ విద్యుత్తుతో చిన్న చిన్న పరికరాలను ఆపరేట్ చేసుకోవచ్చని వివరించారు. గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం (జీపీఎస్), రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్‌ఎఫ్‌ఐడీ) సాంకేతికతలను కలిగి ఉండే ఈ బూట్లను ధరించడం ద్వారా సైనికులు తమ రియల్ టైమ్ లొకేషన్‌ను కూడా తెలుసుకోవచ్చని, అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్న సీనియర్ సిటిజన్లు (వృద్ధులు), విద్యార్థులు, పర్వతారోహకులకు సైతం ఈ బూట్లు ఎంతో ఉపకరిస్తాయని ప్రొఫెసర్ సుహాస్ జోషి తెలిపారు.

ప్లాస్టిక్ బాటిల్ నీళ్లు తాగితే రక్తపోటు!

న్యూఢిల్లీ, ఆగస్టు 6: ప్లాస్టిక్ బాటిల్ నీళ్లను తాగితే రక్తపోటు వచ్చే ముప్పు పెరుగుతుందని ఆస్ట్రియాకు చెందిన 'డాన్యూబ్ ప్రైవేట్ యూనివర్సిటీ' పరిశోధకులు తేల్చారు. ప్లాస్టిక్ బాటిల్ నీళ్లు తాగటం ఆపేసి, రెండు వారాల పాటు పంపు నీటిని తాగిన వారిలో రక్తపోటు తగ్గుదల కనిపించిందని పరిశోధకులు వివరించారు. 'జర్నల్ మైక్రోప్లాస్టిక్స్' వార్తా కథనం ప్రకారం, మనం తాగే నీళ్లలో, ఆహార పదార్థాల్లో మైక్రోప్లాస్టిక్ కణాలు ఉన్నట్టు సైంటిస్టులు గుర్తించారు. దీనికి కారణం.. ప్లాస్టిక్ బాటిల్ నీళ్లు తాగటం,

ప్లాస్టిక్ పాత్రల్లో నిల్వ చేసిన ఆహారాన్ని తినటం. అత్యంత సూక్ష్మమైన ప్లాస్టిక్ కణాలు (5 మిల్లీమీటర్ల పొడవు).. పేగులు, ఊపిరితిత్తులు, రక్తనాళల్లోకి చేరుతున్నాయని, దీంతో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అధ్యయనం తెలిపింది.

అద్వానీకి అస్వస్థత

న్యూఢిల్లీ, ఆగస్టు 6: బీజేపీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీ(96) మంగళవారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను ఢిల్లీలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. గత నెల మొదటి వారంలో కూడా ఆయన రెండు రోజుల పాటు దవాఖానలో వైద్యుల పరిశీలనలో ఉన్నారు. అంతకుముందు ఎయిమ్స్‌లోనూ ఆయన చికిత్స పొందారు.

సూరత్‌లో డైమండ్ సంక్షోభం!

- డిమాండ్ లేక 50 వేల మంది ఉద్యోగులకు వెకేషన్
- ప్రకటించిన డైమండ్ మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థ

సూరత్: గుజరాత్‌లో డైమండ్ పరిశ్రమ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. మాంద్యం కారణంగా పాలిష్డ్ డైమండ్‌లకు డిమాండ్ లేకపోవడంతో సూరత్‌కు చెందిన ఓ డైమండ్ మాన్యుఫాక్చరింగ్ సంస్థ 50 వేల మంది ఉద్యోగులకు 10 రోజుల వెకేషన్ ప్రకటించింది. 'ఈ నెల 17 నుంచి 27 వరకు 50 వేల మంది మా ఉద్యోగులకు వెకేషన్ ప్రకటించాం. కొంత మొత్తం తగ్గించినా, ఈ వ్యవధికి ఉద్యోగులకు వేతనం అందజేస్తాం. మాంద్యం కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. మాంద్యంతో నేను అలసిపోయా' అని కిరణ్ జెమ్స్ కంపెనీ చైర్మన్ వల్లభ్ బాయ్ లఖాని తెలిపారు. ఇతర సంస్థలు కూడా ప్రభావితమైనప్పటికీ అవి సైలెంట్‌గా ఉన్నాయని, ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలియాలనే తాము ముందుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. తమ ఉత్పత్తిని క్రమబద్ధీకరించేందుకు వెకేషన్ నిర్ణయం దోహదపడుతుందన్నారు. ఈ మాంద్యం వెనుక ఉన్న కారణం ఎవరికీ తెలియదన్నారు. 95 శాతం పాలిష్డ్ డైమండ్లు ఎగుమతి అవుతున్న నేపథ్యంలో, వీటి అమ్మకాలపై అంతర్జాతీయ పరిణామాలు ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధాలు కూడా ప్రస్తుత పరిస్థితికి ఓ కారణంగా చెప్పారు. సూరత్‌లోని 4 వేల డైమండ్ పాలిషింగ్ కంపెనీలు దాదాపు 10 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని తెలిపారు. ఉద్యోగులకు వెకేషన్ కారణంగా ఉత్పత్తి తగ్గి, డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు.

రైలులో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం

భువనగిరి అర్బన్, ఆగస్టు 6: రైలులో ప్రయాణిస్తున్న గర్భిణికి పురుటి నొప్పులు రాగా, భువనగిరి స్టేషన్‌లోనే ఆపి రైలులోనే ప్రసవం చేశారు. వివరాల్లోకి వెళ్తే... హీనా కటోన్ తన అన్నతో కలిసి మంగళవారం ఉదయం సికింద్రాబాద్ నుంచి గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో పాట్నాకు బయల్దేరింది. భువనగిరి స్టేషన్‌కు వచ్చే సరికి పురిటి నొప్పులు మొదలయ్యాయి. రైల్వే టీసీ భువనగిరి స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించగా, ఆయన 108 అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచారు. ఈఎంటీ విష్ణుమోహన్‌రెడ్డి, పైలెట్ మహేశ్ అక్కడికి చేరుకొని రైలులోనే ప్రసవం చేశారు. హీనా కాటున్ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లోనే భువనగిరి జిల్లా దవాఖానకు తరలించారు. ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.

సారా తయారీదారులపై ఉక్కుపాదం

- రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా దాడులు
- ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి వెల్లడి

వీబీ కమలాసన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రం నుంచి ఈ నెలాఖరు నాటికి సారా రక్కసిని పారదోలాలనే లక్ష్యంతో ఎక్సైజ్ శాఖ అడుగులు వేస్తున్నది. అందులో భాగంగా సారా తయారీ కేంద్రాలపై ఎక్కడికక్కడ దాడులు నిర్వహిస్తున్నది. బెల్లం అక్రమ రవాణాను నిరోధించేందుకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నది. సారా తయారీదారులపై ఉక్కుపాదం మోపి విస్తృతంగా కేసులు నమోదు చేస్తున్నామని, మంగళవారం ఒక్కరోజే భారీస్థాయిలో సారా, బెల్లం, గంజాయి పట్టుబడిందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి ప్రకటించారు. ఈ ఏడాది జనవరి నుంచి మే వరకు మొత్తంగా 16,951 లీటర్ల సారాను, 61,739 కిలోల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. మొత్తం 3,380 కేసులు నమోదు చేసి, 1,159 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. మొత్తం 906 మందిని బైండోవర్ చేశామని, 211 వాహనాలను సీజ్ చేశామని వివరించారు.

భారీగా సారా, బెల్లం స్వాధీనం

రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం భారీగా బెల్లం, సారా, గంజాయి పట్టుబడినట్టు కమలాసన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అత్తాపూర్ కేశవనగర్‌లోని ఓ గోదాంలో నిల్వ ఉంచిన 7,740 కిలోల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకున్నామని, దీని విలువ రూ.10 లక్షలపైనే ఉంటుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇల్లెందు సమ్మక్కల గద్దెల ప్రాంతంలో నాటుసారా తయారీ కోసం కొత్తగూడెం నుంచి తీసుకొస్తున్న 320 కిలోల బెల్లం, 50 కేజీల పటికతోపాటు 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. కొత్తగూడెం శివారులోని పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి 29 లీటర్ల నాటుసారా పట్టుకొన్నామని, ముగ్గురిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. భూపాలపల్లి, ములుగు, ఏటూరునాగరం, కాటారం ప్రాంతాల్లో 55 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, 11మందిపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. మెదక్ జిల్లా సదాశివపేట మండలంలో రాజాస్థాన్‌కు చెందిన వ్యక్తి నుంచి 119 స్ట్రా పప్పి పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. మహబూబ్‌నగర్‌లోని వేర్వేరు తండాల్లో 5 లీటర్లు, మహబూబాబాద్ జిల్లాలో రెండు చోట్ల 16 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. ఆంధ్రా-ఒడిశా బోర్డర్ నుంచి హైదరాబాద్‌కు 57 కిలోల గంజాయిని తీసుకొస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.

చేనేతలో యువ కళాకారుడి ప్రతిభ

- ఉన్నత చదువులు చదివినా కులవృత్తిపై మమకారం
- సహజసిద్ధ రంగులు, వంద డిజైన్లతో చీరె తయారీ
- నేడు జాతీయ పురస్కారం అందుకోనున్న ముఖేశ్

మగ్గం చీరె నేస్తున్న ముఖేశ్

చౌటుప్పల్, ఆగస్టు 6: ఉన్నత చదువులు చదివినా మూలలను మరువకుండా కులవృత్తిలో కొత్తదనం కోసం శ్రమించి జాతీయ స్థాయిలో మెరిశాడు ఈ యువ చేనేత కళాకారుడు. సహజ సిద్ధ రంగులు ఉపయోగించి, తక్కువ బరువు, ఎక్కువ డిజైన్లతో చీరె నేసి కేంద్ర పురస్కారానికి ఎంపికయ్యాడు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కర్నాటి ముఖేశ్ బీటెక్‌లో ఎలక్ట్రానిక్స్ పూర్తి చేశాడు. ఉద్యోగం కోసం వెంపర్లాడకుండా చేనేతనే ప్రధాన వృత్తిగా ఎంచుకొని పదిహేనేండ్లుగా అద్భుతాలు సృష్టిస్తున్నాడు. సహజ సిద్ధమైన రంగులతో 46 అంగుళాల వెడల్పు, ఏడు మీటర్ల పొడవుతో 600 గ్రాముల తేలికైన చీరెను నేశాడు. దాదాపు 100 రకాల డిజైన్లు వేశాడు. చేనేత దినోత్సవం సందర్భంగా కేంద్ర, చేనేత జౌళి శాఖ జాతీయ స్థాయిలో 14 మంది కళాకారులను పురస్కారానికి ఎంపిక చేయగా తెలంగాణ నుంచి ముఖేశ్ ఒకరు మాత్రమే ఎంపికయ్యాడు. బుధవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా ముఖేశ్ పురస్కారం అందుకోనున్నాడు.

హైటెక్‌సిటీ.. బీటెక్ సిటీ

- ఇంజినీరింగ్‌కు కేరాఫ్‌గా భాగ్యనగరం
- గ్రేటర్ పరిధిలోనే 109 కాలేజీలు
- మేడ్చల్-మల్కాజిగిరిలో అత్యధికంగా 45 కాలేజీలు
- 9 జిల్లాల్లో ఒక్క కాలేజీ లేని వైనం

హైదరాబాద్, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ ఇప్పుడు హైటెక్ సిటీ. ఈ హైటెక్ సిటీ ఇప్పుడు బీటెక్ సిటీగా మారిపోయింది. రాష్ట్రంలో బీటెక్ చదువులకు భాగ్యనగరమే కేరాఫ్ అడ్రస్‌గా మారింది. రాష్ట్రంలో 175 ఇంజినీరింగ్ కాలేజీలుంటే 109 హైదరాబాద్ పరిధిలోనే ఉన్నాయి. మేడ్చల్ - మల్కాజిగిరిలో అత్యధికంగా 45 ఉండగా, ఆ తర్వాత రంగారెడ్డిలో 41, హైదరాబాద్‌లో 21 కాలేజీలున్నాయి. 9 జిల్లాల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా ఇంజినీరింగ్ కాలేజీ లేకపోవడం గమనార్హం. మరో 9 జిల్లాల్లో ఒకటి చొప్పున మాత్రమే ఉన్నాయి. అత్యధిక కాలేజీలు ఈ మూడు జిల్లాల్లోనే కేంద్రీకృతమై ఉండటంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఈ మూడు జిల్లాల్లోని కాలేజీల్లోనే చేరాల్సి వస్తోంది. దీంతో పేద విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పూర్తి వివరాలతో కూడిన నివేదికను ఇటీవలే అధికారులు సీఎం రేవంత్‌రెడ్డికి సమర్పించారు.

ఆకర్షిస్తున్న హైదరాబాద్..

గత బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చాయి. దీనికి తోడు తెలంగాణ ఐటీ రంగం గణనీయమైన పురోభివృద్ధి సాధించింది. ఇదే కోవలో విద్యావకాశాలు గణనీయంగా పెరిగాయి. ప్రపంచ అగ్రశ్రేణి కంపెనీలు హైదరాబాద్ చుట్టుపక్కలే ఉండటం, భవిష్యత్తులో ప్లేస్‌మెంట్స్, క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా కంపెనీలు ఇక్కడి విద్యార్థులనే ఎంపికచేసుకునే అవకాశముండటంతో విద్యార్థులు హైదరాబాద్‌లో చదివేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో హైదరాబాద్ ఎడ్యుకేషన్ హబ్‌గా రూపాంతరం చెందింది.

జిల్లాల వారీగా కాలేజీలు

జిల్లా	కాలేజీ
మేడ్చల్ -మల్కాజిగిరి	45
రంగారెడ్డి	41
హైదరాబాద్	21
హన్మకొండ	09
ఖమ్మం	09
కరీంనగర్	08
యాదాద్రి భువనగిరి	06

రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల వివరాలు..

- రాష్ట్రంలో 175 ఇంజినీరింగ్ కాలేజీలుండగా, 19 ప్రభుత్వ, 156 ప్రైవేట్ కాలేజీలున్నాయి.
- ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, ములుగు, నారాయణపేట జిల్లాల్లో ఒక్క ఇంజినీరింగ్ కాలేజీ కూడా లేదు.
- వనపర్తి, జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల్లో ఒకే ఒక్క కాలేజీ ఉంది.
- 2020- 21లో 180 ఉంటే, 2024-25కు వచ్చే సరికి ఈ కాలేజీల సంఖ్య 174కు చేరింది. ఈ ఐదేండ్లల్లో ఐదు కాలేజీలు మూతపడ్డాయి.
- 2020-21లో ప్రభుత్వ కాలేజీలు 14 ఉండగా, 2024 -25కు వచ్చేసరికి 19కి పెరిగాయి. ప్రైవేట్ కాలేజీల సంఖ్య 166 ఉండగా, 155కు పడిపోయింది. అంటే ఐదు ప్రభుత్వ కాలేజీలు పెరగగా, 9 ప్రైవేట్ కాలేజీలు మూతపడ్డాయి.

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద పట్టుబడ్డ బంగారం

అక్రమంగా తరలిస్తున్న బంగారం పట్టివేత

- 4 కిలోల 840 గ్రాముల పసిడి స్వాధీనం
- రూ.3.43 కోట్ల విలువ ఉంటుందని అంచనా
- వివరాలు వెల్లడించిన సంగారెడ్డి పోలీసులు

మునిపల్లి, ఆగస్టు 6: ముంబైయి నుంచి హైదరాబాద్‌కు వచ్చే ఆరెంజ్ ట్రావెల్స్ బస్సుల్లో అక్రమంగా తరలిస్తున్న 4 కిలోల 840 గ్రాముల బంగారాన్ని పట్టుకున్నట్టు సంగారెడ్డి జిల్లా డీటీఎఫ్ సీఐ శంకర్ తెలిపారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ శివారులో ముంబైయి జాతీయ రహదారిపై డెక్కన్ టోల్‌ప్లాజా వద్ద ఎక్సైజ్ పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఆరెంజ్ ట్రావెల్స్‌లో బంగారాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడు చంద్రష్‌ను అదుపులోకి తీసుకున్నట్టు డీటీఎఫ్ సీఐ శంకర్ తెలిపారు. ఉన్నతాధికారుల అదేశాల మేరకు ముంబైయి జాతీయ రహదారిపై కంకోల్ డెక్కన్ టోల్‌ప్లాజా వద్ద క్రమం తప్పకుండా వాహనాలు తనిఖీలు చేస్తున్నామని, తనిఖీల్లో భాగంగా ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో సోదాలు చేశామని, చంద్రష్ అనే వ్యక్తి బ్యాగులో బంగారం కనిపించిందని వివరించారు. బంగారంతో పాటు చంద్రష్‌ను అదుపులోకి తీసుకొని సంగారెడ్డి పోలీసులకు అప్పగించినట్టు సీఐ చెప్పారు. పట్టుబడిన బంగారం విలువ రూ.3 కోట్ల 43 లక్షల 64 వేలు ఉంటుందని తెలిపారు.

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.30,6.00,9.15PM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

AMB గచ్చిబౌలి 10.50,1.50,4.40,7.30,10.40
ఎఎఎ - అమీర్‌పేట్ 11.00,1.30,4.50,7.50,10.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.50,6.25,9.35
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00PM
సినీప్లానెట్ - కొంపల్లి 10.35,1.25,7.50,10.35
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.25,1.25,4.35,10.30
రాధిక - కాప్రా 10.45,1.40,4.45,7.45,10.50
జెపి - చందానగర్ 11.05,1.15,4.50,7.30,10.40
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.55,4.35,7.35,10.35
షా ఎ/సి - చింతల్ 11.30,6.30,9.30
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.20,1.10,4.20,7.15,10.15
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.15,5.50,11.05
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.45,4.40,11.00
PVR సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 11.05,4.40PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,7.40PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 7.40,10.50PM
PVR గలేరియా - పంజాగుట్ట 12.00,7.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 12.0010.50PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 12.00,10.50PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ ఎ/సి - గచ్చిబౌలి 1.10,7.30PM
PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ 10.45,5.05PM
PVR ATRIUM మాల్ ఎ/సి - గచ్చిబౌలి 7.10PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 4.45,10.45
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 1.40PM
Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 11.00,4.30,8.15PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.35,2.05
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 11.40PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
మీరజ్ ఎ/సి - ఐడిపిఎల్ 11.00,4.10,7.40
మీరజ్ - చందానగర్ 10.20,5.00,10.10PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,4.30,7.15PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.10,4.50,10.30
లక్ష్మీనరసింహ ఎ/సి - మియాపూర్ 4.50PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.50,10.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.00,7.35,10.40
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 4.30,10.40PM
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 1.30,7.35PM
INOX అశోక - వై.జంక్షన్ 10.10,10.15,7.25
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.35,7.30PM
MOVIETIME స్త్రైమాల్ - సనత్‌మాల్ 2.00,7.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.30,5.15,10.30PM
టివోలి ఎ/సి - సికింద్రాబాద్ 4.40PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00,4.30,7.30
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,7.30,10.45PM
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
సాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి 2.30,9.45
మహాలక్ష్మి - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.15
వెంకటరమణ ఎ/సి - కాచిగూడ 11.15AM
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00
రంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.30,9.30
SVC శివశక్తి - కాప్రా 11.30,2.30,6.15,9.30
తాళ్కూరి 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,6.15
లక్ష్మీకళ కళామందిర్ - అల్వాల్ 11.30,2.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
GLOBAL CINEMAS LLP